# పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత అందరి బాధ్యత

### డీఆర్ డి ఓ శేషాద్రి ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

గ్రామాల్లో పరిశుభ్రత నెలకొల్పడానికి రేయింబవళ్ళు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఆర్ డిఓ శేషాద్రి పేర్కొన్నారు.యూనిసెఫ్ స్వచ భారత్ సమన్వయంతో పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం అనే అంశంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని ఆయా మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా,శేషాద్రి హాజరై మాట్లాడుతూ....గ్రామాల్లో చెత్త నిర్వహణ, సేంద్రీయ ఎరువు తయారీ, తదితర అంశాలపై పనిచేస్తున్న పారిశుధ్య కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు.పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, ఇష్టమైన రీతిలో పని చేసేందుకు సరైన వాతావరణం ఏర్పాటు చేయాలని యూనిసెఫ్ శిక్షకుడు ఫణీంద్ర తెలిపారు.పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని, తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, రక్షణ కవచాలు ఇచ్చి వాడేలా అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో కార్మికుల, వారి కుటుంబ సభ్యుల భద్రతకు చేయూత ఇస్తుందని యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి తెలిపారు. ప్రతి ఇంటి స్థాయిలో తడి, పొడి చెత్త




వేరు, కంపోస్ట్ షెడ్ల వినియోగం, ఎరువు తయారీ, చెత్త నుంచి సంపద తయారీ తదితర అంశాలపై స్వచ్ఛభారత్ శిక్షకుడు రమేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో సామూహిక ఇంకుడు గుంతలు, పైప్ కంపోస్ట్ పద్ధతులు, విజయగాధలపై సిరిసిల్ల స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ సురేష్ తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లాలోని పలువురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డీఎల్ పీఓ నరేష్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, ఎస్ బిఎం కన్సల్టెంట్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## దాతల సహకారంతో

# పేదలకు అన్నదానం

### 1483వ రోజుగా అన్నదానం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వాస్తవం: వేములవాడ**

పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణంలోని ప్రముఖ ఆలయాల ముందు యాచకులకు, అన్నార్తులకు, అభాగ్యులకు, పేదలకు దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం కార్యక్రమం కొనసాగుతుంది.దాతల సహకారంతో 1483 వ రోజుగా గురువారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . శాశ్వత అన్నదాతలు జువ్వాడి వెంకటేశ్వర రావు- స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్- స్వప్న దంపతులు, నగుబోతు రవీంద-ర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవ రాజు -ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ- శరత్ చంద్ర దంపతులు, శిరీష -సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవి



చంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్ట్ సభ్యులను సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పాత సంతోష్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, వంగల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి

### రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పారదర్శకంగా నిరు పేదలను రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ..... రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం క్రింద మనకు 36 వేల 819 దరఖాస్తులు వచ్చాయని, వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి 30 వేల 627 దరఖాస్తులను బ్యాంకులకు ఫార్వర్డ్ చేశామని , 6 వేల 192 దరఖాస్తులను వివిధ కారణాల చేత తిరస్కరించామని అన్నారు.బ్యాంకులు 30 వేల 627 దరఖాస్తుదారుల బ్యాక్ గ్రౌండ్ స్క్రూట్ ని పూర్తి చేశాయని తెలిపారు. గంభీరావు పేట మండలంలో దళారులు యువ వికాసం పథకం క్రింద యూనిట్ ఇప్పిస్తామని ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతుందని, పారదర్శకంగా యువ వికాసం యూనిట్ల ఎంపిక జరుగుతుందని ఎవరు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ పారదర్శకంగా వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.దళారుల ఒత్తిడి లేకుండా పేదలకు మాత్రమే పథకం అందాలని, ఎక్కడైనా అనర్హులకు చేరితే సమానత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలను మోసగిస్తున్న దళారుల పట్ల కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ హెచ్చరిం చారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, ఎల్ డి ఎం మల్లికార్జున్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనోహర్ఎస్సీ కార్పొరేషన్ ఈడి స్వప్న, ఎం.పి.డి.ఓ.లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

### మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి



వాస్తవం:పెద్దపల్లి అర్బన్:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కూడా ఒక రైతు విషయాన్ని పట్టించుకోని వ్యవసాయ అధికారులను త్వరత్వరగా ధాన్యాన్ని కాంటాలు వేసి లోడింగ్ చేసే విధంగా వ్యవసాయ మార్కెట్ల అధికారులకు ఆదేశించాలని కోరారు.మార్కెట్ కమిషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లు ప్లాట్ఫామును సిమెంట్ ప్లాట్ఫామ్ మీద నీళ్లు ఆగేలాగా అడ్డదిడ్డంగా చేశారని అట్టి కాంట్రాక్టర్ల పై కూడా చర్యలు తెలియజేసుకోవాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న,మామిడి తోటలు నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారాన్ని ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



వాస్తవం:పెద్దపల్లి అర్బన్:

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హోమియో సెంటర్,ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్,కంటి విభాగం,గర్భిణీ మహిళల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌంటర్‌ల, 2డి ఎకో రూం,వివిధ ఓపి రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..డయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీయుల కాళ్లు కడగడం సిగ్గుచేటు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

వాస్తవం: వరంగల్ ఆర్ సి



తెలంగాణలోని ఓరుగల్లులో విదేశీ అందగత్తెల కాళ్లు కడిగిన ఘటనపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిని "తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి జరిగిన అవమానం"గా ఆయన అభివర్ణించారు. "రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారక్కల వంటి వీరవనితల భూమిలో ఇలా జర గడం సిగ్గుచేటు" అని అన్నారు. మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు తెలంగాణ మహిళలతో కడిగించి, టవల్స్‌తో తుడిపించడం అత్యంత హేయ చర్యగా అభివర్ణించారు. తెలంగాణ మంత్రి కొండా సురేఖ, సీతక్కల సమక్షంలో ఇది జరగడాన్ని ఆయన తప్పుపట్టారు. "తెలంగాణ మహిళల గౌరవాన్ని తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

వాస్తవం:పెద్దపల్లి అర్బన్:



పెద్దపల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ నిధులతో ఐ.టి.ఐ కళాశాలలో కాంపౌండ్ వాల్,గ్రౌండ్ నుండి డ్రైనేజీ నిర్మాణం రూ 16.30,000/- రూపాయలతో,15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన నూతన పబ్లిక్ టాయిలెట్స్,ఎల్లమ్మ గుండమ్మ చెరువు పై నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం రూ 27,00,000/- రూపాయలతో స్థానిక నాయకులతో,అధికారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనలు చేశారు. ముందుగా పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం కాసేపు విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే విజయ రమణా రావు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణం,సీసీ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అలాగే ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు త్వరలోనే వాకింగ్ ట్రాక్,చుట్టూ విద్యుత్ దీపాలు అన్ని సౌకర్యాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద నిత్యం వచ్చే ప్రజల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్ అలాగే మినీ ట్యాంక్ బండ్ పై వచ్చే ప్రజల సౌకర్యార్థం అక్కడ కూడా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అడగగానే నిధులు కేటాయిస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెద్దపల్లి పట్టణ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఐటీఐ మైదానంలో నూతనంగా 8 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కూడా త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ మున్సిపల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల ప్రత్యేక బస్సులు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

2025 మే 15వ తేదీ నుండి మే 26వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పుష్కరాలు కాళేశ్వరం వద్ద నిర్వహించబడతాయి, కాలేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి.సరస్వతి నది అంతర్వాహిని నదిగా భావిస్తారు, ఇది గోదావరి, ప్రాణహిత నదుల సంగమ స్థలం వద్ద ఉద్భవిస్తుంది. సరస్వతి నది పుష్కరాలను హిందూ సంస్కృతిలో ఒక పవిత్రమైన వేడుకగా భావిస్తారు. ఈ సమయంలో నదిలో స్నానం చేయడం ద్వారా ప్రత్యేక పుణ్యఫలం లభిస్తుందని నమ్ముతారు. ఈ పుష్కరాల సమయంలో చెన్నూరు బస్ .స్టేషన్ లో కాలేశ్వరం వెళ్లే చెన్నూరు నుండి కాలేశ్వరంకు వెళ్లడానికి ఈరోజు ప్రత్యేక బస్సులు ప్రారంభించారు చెన్నూరు కంట్రోలరు. సదయ్య. మాట్లాడుతూ మంచిర్యాల నుండి వచ్చేవారికి 150 రూపాయలు పిల్లలకి 80 రూపాయలు శ్రీరాంపూర్ 140 రూపాయలు పిల్లలకు 70 చెన్నూర్ నుండి వెళ్లేవారికి 80 రూపాయలు పిల్లలకు 50 రూపాయలు సాంప్రదాయ ఆచారాలలో పాల్గొనడం, ప్రార్థనలు, పవిత్ర స్నానాలు మరియుఈ పుష్కరాలు 12 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తాయి. అని మాట్లాడారు ఇందులో పాల్గొన్నవారు బొట్టు లక్ష్మణ్. కే సి సి రావు.ఆర్టీసీ సెక్యూరిటీ గాడ్ ఇమ్రాన్ హైమద్. రామ్ చరణ్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఆకుల జనార్దన్‌కు ఘన నివాళి

వాస్తవం: గీసుకొండ



గీసుకొండ మండలం, చంద్రయ్యపల్లె గ్రామం కామ్రేడ్ ఆకుల జనార్దన్ 17వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ "జనార్దన్ గ్రామస్థాయి, మండలస్థాయిలో ప్రజల సమస్యలపై పోరాడారు. రైతుల హక్కుల కోసం అనేక ఆందోళనలు చేశారు. ఆయన సేవలు మరువలేనివి. ప్రజలు ఎప్పుడూ ఆయనను గుర్తుంచుకుంటారు" అన్నారు. కార్య క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, కుటుంబ సభ్యులు కుమా రుడు ఆకుల రుద్ర ప్రసాద్, కుమార్తె ఆకుల స్రవంతి, అల్లుళ్లు వెంకటేశ్వర్లు-మంజుల, రంవిదర్-మమత, రాజు-పరిమళ, రాము, శివ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



PUBLISHED,OWNED BY BANDARI MARUTHI ON BEHALF OF SRK MEDIA 8-1-401/1, KATTARAMPUR, KARIMNAGAR, TELANGANA,9618181112: EDITOR-IN CHIEF: MANASANI KRISHNA REDDY

# రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి

**జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి**

**భద్రాచలం:వాస్తవం:**

భద్రాచలంలో ఈనెల 25న జరిగే రాజ్యాంగ పరిక్ష సదస్సులో ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొంటారని జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అన్నారు .జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్లో జరగనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ఎం ఎల్ సి డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొననున్నారని,కావున ఈ సదస్సుకు వేలాదిగా బడుగు,బలహీన వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.మే,25 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారులు,పలు ప్రజా, కుల సంఘాలు, సంయుక్తంగా భద్రాచలం పట్టణం లోని కేకే ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుని పురస్కరించుకొని గురువారం జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించి 77 సంవత్సరాలైనా 140 కోట్ల మందిని ఏకం చేస్తూనే ఉందని,ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పాల నా వ్యవస్థలను నేటికీ చెక్కుచెదరకుండా కాపాడుతుం దని



ఆయన అన్నారు.అలాగే భారత రాజ్యాంగం ఇంత గొప్పగా ఉందంటే అది కేవలం అంబేద్కర్ గారి జ్ఞాన శీలత, దీర్ఘ దృష్టి అనే విషయం గుర్తుంచుకోవాలని, అటువంటి రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుయుక్తులను తిప్పుకొట్టడానికి సమాజం ఏకం కావాలనే లక్ష్యంతో ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా గౌరవ పార్లమెంట్ సభ్యులు, గౌరవ జిల్లా ఎమ్మెల్యేలు, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, పలువురు రాష్ట్ర నాయకులు,పలు సంఘాలకు చెందిన నాయకులు,పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మేధావులు, విద్యావేత్తలు, అంబేద్కర్ వాదులు, పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడెళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, మహిళా జిల్లా కార్యదర్శి మద్దేటి జయ,చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, ఐటీసీ ఉద్యోగ సంఘాల నాయకులు కొంగూరు శ్యామ్, నాయకులు కార్లపూడి సుందర్ పాల్, పప్పుల జయ, బొజ్జ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా



**వాస్తవం :చేవెళ్ల:**

మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలంలో అర్హులైన 180 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ పథకాలు ఎంతో మంది కుటుంబాలకు దీవెనలుగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. 'ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కదాన్ని అయినా ఈ ప్రభుత్వం నెరవేర్చిందా? ఎన్నికల సమయంలో మహిళల ఆర్థికాభివృద్ధి, బంగారం, నగదు సహాయం వంటి అనేక గ్యారంటీలు ఇచ్చారు. కానీ ఇప్పటివరకు అమలు జరిగినదేదీ లేదు. లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు 180 తులాల బంగారాన్ని ఈరోజు చెక్కులు అందుకున్న వారికి ఈ ప్రభుత్వం బాకీ ఉందని ప్రజల హక్కుల కోసం మేము పోరాడుతూనే ఉంటాం' అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## జన్మదినం అనుభూతి కాదు... అనుగ్రహం

**సేవలో వెలుగులొలికిన శ్రీమంతుడి వజ్రోత్సవం**



**వాస్తవం : గీసుకొండ**

జన్మదిన వేడుక అనగానే హర్షం, హంగామా, శుభాకాంక్షలే గుర్తొస్తాయి. కానీ గీసుకొండ గ్రామ శ్రీమంతుడు, రిటైర్డ్ ఎస్‌బీఐ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ తన 75వ వజ్రోత్సవాన్ని అందరికీ ఆదర్శంగా నిలిచేలా మానవ సేవకు అంకితంగా జరిపారు. ఇది గీసుకొండలో ఒక ప్రత్యేకమైన చరిత్రగా నిలిచింది. ఈ సందర్భంగా గీసుకొండ సోషల్ సర్వీస్ టీం, గీతా లక్ష్మీనారాయణ మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనాయమాకుల బస్ స్టాండ్ వద్ద ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండుటెండల్లో ప్రయాణించే ప్రజలకు చల్లదనాన్ని పంచే ఈ కార్యక్రమం ప్రాశస్త్యంగా మారింది. కార్యక్రమానికి నర్సంపేట బస్ డిపో ఎంఎఫ్ ప్రభాకర్, ఏఈ నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరై, లక్ష్మీనారాయణ సేవా స్ఫూర్తిని అభినందించారు. అలాగే సరస్వతీ పుష్కరాల సందర్భంగా విధుల్లో నిమగ్నమయ్యే 100మంది ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు తెల్ల రుమాళ్లు పంపిణీ చేయడం హృద్యంగా నిలిచింది. ఈ వేడుకలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, మాజీ చైర్మన్ రామా కుమారస్వామి, ఆర్టీసీ ఉద్యోగి వంగల రాంబాబు, సేవా సంఘ సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, మహ్మద్ సోనీ, పసుల సంపత్, వటుకుల రవికుమార్ పాల్గొన్నారు. మహిళా పరపతి సంఘ అధ్యక్షురాలు కర్ణకంటి రజిత, కోశాధికారి కత్తి హేమలత, గౌరవ సలహాదారులు కక్కెర్ల సుజాత, వీరగొని హేమలత, పసుల సునిత తదితరులు కూడా పాల్గొన్నారు.

## 108 హనుమాన్ చాలీసా పారాయణము నిర్వహించిన స్వాములు



**వాస్తవం:క్యాతన్ పల్లి**

రామకృష్ణాపూర్‌లోని విజయ గణపతి దేవస్థానంలో శ్రీ గురువారం అభయాంజనేయ టెంపుల్‌లో హనుమాన్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని వేద పండితులు శ్రీ సతీష్ శర్మ , ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ మూర్తి, గురుస్వామి ఆధ్వర్యంలో హనుమాన్ మాల ధారణ గురు స్వాములు దురిశెట్టి రవి స్వామి, సప్ప సతీష్ స్వామి, ముద్దసాని శ్రీనివాస్ స్వామి, అప్పల రవి స్వామి, రామగిరి శ్రీనివాస్ స్వామి, బద్రి సతీష్ స్వామి, ఆధ్వర్యంలో 108 హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల ధారణ దీక్ష స్వాములు,హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



# అనుమతి లేని గమ్మత్తు నిర్మాణం

**ఈ రోడ్డుకు అనుమతులే ఇవ్వలేదటగా ?**

**ఈ నిర్మాణ అత్యుత్సాహానికి గల ఆంతర్యం ఏమిటి?**

**గతంలో గడ్డి కుప్ప రోడ్డు, నేడు చికెన్ సెంటర్ రోడ్డు దొందు - దొందే**

**ఈ విపరీత నిర్మాణాల వల్ల ఎవరికి నష్టం**

**మున్సిపాలిటీకా..అధికార పార్టీకా..లేదా పట్టణ ప్రజలకా..?**

**వాస్తవం : మందమర్రి :**
మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో రాజా చికెన్ సెంటర్ ముందు గల కల్వర్టు నిర్మాణం అదేవిధంగా రోడ్డు నిర్మాణం చేపట్టుటకై ..మున్సిపాలిటీ వారు కాంట్రాక్టర్లను టెండర్లకు పిలిచారు. అంతే ..ఏ పనికి ఎంత అమౌంట్ చెల్లిస్తాం ,, రోడ్డు నిర్మాణము ఎన్ని రోజుల్లో ముగించాలి , అనే విషయంపై ప్రణాళిక పూర్తి చేయక ముందే ,మున్సిపాలిటీ నుండి కాంట్రాక్టర్లకు అనుమతి ఇవ్వక ముందే.. రోడ్డు పనులు మొదలు పెట్టారు ..తూ..తూ మంత్రంగా రోడ్డు వేశారు.వేసిన రోడ్డు వారం లోనే ..మొన్న కురిసిన కొద్దిపాటి ఒక్క గంట వర్షానికే కొట్టుకుపోయింది. ఈ అనుమతి లేని గమ్మత్తు నిర్మాణానికి సదరు కాంట్రాక్టర్ మున్సిపాలిటీలో బిల్లు పెట్టారు కూడా.. ఈ అనుమతి లేని నిర్మాణాన్ని చూసి మున్సిపాలిటీ అధికారులు, పట్టణ ప్రజలు ముక్కు మీద వేలేసుకున్నారు. ఈ భూమ్మీద ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా.. ఓ ప్రణాళిక లేకుండా.. ఓ ప్రభుత్వ ఇంజనీర్ ప్లానింగ్ చేయకుండా ..ప్రభుత్వ నిర్మాణం చేపడతారా.. అంటూ. . నలుగురు నవ్వుకుంటున్నారు.ఇలాంటి అత్యుత్సాహుల వల్ల ,కాంట్రాక్టింగ్ వ్యవస్థ,అధికార పార్టీ, మున్సిపాలిటీ వ్యవస్థ ప్రజల్లో చులకన అవుతుంది .నమ్మకాన్ని కోల్పోతుంది కూడా.. మరి ఇంత జరిగినా.. పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, మేధావులు ,మహిళలు, విద్యార్థులు, ప్రజలు ఆలోచించలేకపోతున్నారెందుకు ? ప్రజాధనాన్ని కళ్ళ ముందే వృధా చేస్తున్న పట్టించుకోరా..? గతంలో మార్కెట్లోని గడ్డివాము రోడ్ ,నేడు ఈ రాజా చికెన్ సెంటర్ రోడ్డు గతి ఏమైంది, గ్రహిస్తున్నారా ..? మీలాంటి మేధావులు గ్రహించకపోతే ..ఎలా ..? ప్రజలు మాత్రం పట్టణంలో నూతనంగా నిర్మాణం అయ్యే, ప్రతి నిర్మాణంలోని లోపాలను గ్రహిస్తూనే ఉన్నారు. తస్మాత్ జాగ్రత్త.. పట్టణ మేధావుల నోరు మూగబోతే.. ప్రజాధనం పక్కదారి పడుతుంది సుమా.. ఈ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తికి నిర్మాణ రంగంలో ఇంతకుముందు ఎలాంటి అనుభవమే లేదంటూ ..పట్టణ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు కూడా... ఈ



విషయంపై ..మా వాస్తవం ప్రతినిధి మున్సిపాలిటీ (ఏ.ఈ ) సందీప్‌ను వివ రణ కోరగా.. తన మాటల్లో ఇలా చెప్పు కొచ్చాడు .రాజా చికెన్ సెంటర్ వద్ద కల్వర్టు ,రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని, ఆ కాంట్రాక్టర్ కేవలం అత్యుత్సాహంతో పొద్దున రోడ్డు గురించి మాట్లాడితే .. సాయంత్రం వరకు రోడ్డు వేసి, రోడ్డు పని అయిపోయిందంటూ బిల్లు పెట్టాడంటూ .. అతనికి రూపాయి కూడా మున్సి పాలిటీ నుండి ఇచ్చేది లేదంటూ కరాకండిగా చెప్పుకొచ్చాడు. ఇంతకుముందు కూడా పట్టణంలో ఎన్నో నిర్మాణాలు చేపట్టాడు. గడ్డివాము రోడ్డు గాలికి కొట్టుకుపోయిందంటూ చెబుతూనే.. మార్కెట్ బస్టాండ్ లోని మూత్రశాల పనులు ఇప్పటికీ ముచ్చటగా మూడు సంవత్సరాల కాలం గా సాగుతూనే.. కొనసాగుతూనే ఉన్నాయి. ఒక కొలిక్కి ఇంతవరకు రానేలేదు .. ప్రారంభంగానే లేదు .ఇలాంటి నాసిరకం నిర్మాణాలు చేపట్టే వారికి మున్సిపాలిటీ నుండి రూపాయి బిల్ల కూడా అమలు కాదని, అమలు చేయమని కరాకండిగా చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా .. కాంట్రాక్టర్ తన పొరపాటును సరిదిద్దుకొని, ఎవరిని తప్పు పట్టక, ఎవరిని అపార్థం చేసుకోకుండా .. పెద్ద మనసుతో.. మనం చేసే నిర్మాణాన్ని పట్టణ ప్రజలు ప్రతి నిమిషం వెయ్యి కళ్ళతో గ్రహిస్తున్నారని ఆలోచించుకొని ,మంచి మనసుతో ..పట్టణ ప్రజల మనసులో పది కాలాల పాటు ఉండే విధంగా మంచి నిర్మాణాలు చేపట్టాలని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

---

## అనారోగ్యంతో బిఆర్ఎస్ నాయకుడు మృతి

**అంత్యక్రియల్లో పాడే మోసిన వంటేరు ప్రతాపరెడ్డి**



**వాస్తవం:మనోహరాబాద్:**
మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలం సత్యనారాయణ గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ తో కలిసి గురువారం ఉదయం పాలాట గ్రామానికి చేరుకొని నీలం సత్యనారాయణ గౌడ్ భౌతిక గాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.తక్షణ ఆర్థిక సహాయంగా 50వేల రూపాయలు కుటుంబ సభ్యులకు ప్రతాపరెడ్డి అందజేశారు.అనంతరం సత్యనారాయణ గౌడ్ అంత్యక్రియల్లో పాల్గొని పాడేను మోశారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సత్య నారాయణ గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఒక మంచి కార్యకర్తను,మంచి నాయకున్ని బిఆర్ఎస్ పార్టీ కోల్పోయిందని పేర్కొన్నారు. సత్యనారా యణ గౌడ్ లాంటి అనుచరున్ని కోల్పోవడం చాలా బాధగా ఉందని వంటేరు ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భగవంతుడు సత్యనారాయణ గౌడ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రతాప్ రెడ్డి వెంట మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్,మాజీ సర్పంచులు పూల అర్జున్,పంజా బీక్ష పతి ముదిరాజ్,మాధవరెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయకులు పొట్టల వెంకట గౌడ్,గౌరారం జగన్ గౌడ్, ఉదయ్ రంజన్ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

---

**జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా**

## పటిష్ట భద్రత

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో శుక్రవారం రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లుపై జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...రుద్రంగి మండలంలో రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పోలీస్ అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.సభ ప్రాంగణంలో, విఐపి, జనరల్ గ్యాలరిలో, రూట్ బందోబస్తు,విఐపి పార్కింగ్, జనరల్ పార్కింగ్ ప్రదేశలలో బందోబస్తులో ఉన్న అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, డిసిర్బీ డిఎస్పీ శ్రీనివాస్, సి.ఐలు మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, మధుకర్, నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్.ఐలు రమేష్, మధుకర్‌లు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలి

**ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం నీడలో చట్టం సాగుదారులపై అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు భవిష్యత్ కార్యాచరణకు పోడు రైతులు సిద్ధం కావాలి**




వాస్తవం : మంచిర్యాల జిల్లా (ప్రతినిధి)

పోడు భూముల సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా చార్వక ట్రస్ట్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గత వారం రోజులుగా వివిధ గ్రామాలలో అటవీ శాఖ అధికారులు వేధింపులు, బెదిరింపులు ఎక్కువయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ గ్రామాలలో తాత, ముత్తాతల నుంచి పోడు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న పోడు సాగుదారులను హక్కు పత్రాలు,పట్టాలుంటేనే సాగు చెయ్యాలని, అవి లేకుండా సాగుచేసిన, ట్రాక్టర్లతో దున్నిన కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఆయన వాపోయారు. జిల్లాలో 11774 మంది రైతులు, 33417 ఎకరాల్లో పోడు భూసాగులో ఉన్నామని ధరకాస్తు పెట్టుకుంటే కేవలం 1847 మందికి సుమారు 3500 ఎకరాల వరకే హక్కు పత్రాలిచ్చి, మిగితావి పెండింగ్ లో పెట్టారని చెప్పారు. కేవలం అటవీశాఖ అధికారుల కుట్రల మూలంగా సుమారు 2000 రైతులు 7000 ఎకరాల హక్కు పత్రాల కోసం చట్ట ప్రకారంగా ధరకాస్తు పెట్టుకునే హక్కును కూడ కోల్పోయారని అన్నారు. ఇలా అన్నిటిని కలుపుకుంటే ఇంక జిల్లాలో 36917 ఎకరాల భూమికి సంబందించిన 11927 ధరకాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. వీరి భూ సమస్యలు పరిష్కారం కావాలంటే 2006లో తీసుకొచ్చిన చట్టాన్ని అమలు చేయాలని ఆయన అధికారులను నిలదీశారు. 2014 జూన్ 2 నుండి సాగులో ఉన్న ప్రతి ఎకరాకు హక్కు పత్రం ఇవ్వాలని కోరారు. గత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రభుత్వం 2005, 2006,2007 సంవత్సరాలలో భూ పంపిణీ చేసి పట్టాలిచ్చినప్పటికీ వాటిని అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. తద్వారా ఇప్పటికీ జిల్లాలో పోడు సాగుదారులు,పట్టాదారు ఆదివాసి పేదలు 1000 మందిపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఇదంతా జరుగుతుంటే అధికారంలో ఉన్న బీజేపీ,కాంగ్రెస్, గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాలు,వాటి ప్రతి నిధులు సోద్యం చోద్యం చూస్తున్నారని విమర్శించారు.భవిష్యత్ కార్యాచరణకు పోడు రైతులు పోడు భూముల రైతాంగ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యవర్గం సభ్యులు ప్రకాష్,జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దాసరి రాజేశ్వరి పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన సమ్మెను జయప్రదం చేయండి



### సింగరేణి జేఏసీ నాయకుల పిలుపు

వాస్తవం : ఇంక్లైన్ కాలనీ

కార్మికుల హక్కులను కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తలపెట్టిన ఒక్క రోజు టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ పిలుపునిచ్చారు.ఎస్ అండ్ డీ, వర్క్ షాప్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్లకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క కార్మికుడు కార్మికుల హక్కుల సాధనకై, సంస్థ పరిరక్షణకై సమ్మెలో పాల్గొని సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల బలం ఏంటో తెలియజేయాలని అన్నారు.సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి కార్మిక హక్కులను కాపాడుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సెంట్రల్ ఉపాధ్యక్షుడు ప్రకాష్, సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ కందుకూరు రాజారత్నం,ఐఎన్టీయూసీ అటుకుల రవీందర్ రెడ్డి,టీబీజీకేఎస్ శ్రీనివాస్,సీఐటీయూ కుంట ప్రవీణ్,ఐఎఫ్టీయూ విశ్వనాథ్,జాక్ నాయకులు ఎస్ అండ్ డి ఇంచార్జ్ రాజసాగర్, వెంకటేష్, మల్లేష్ ,వెంకటయ్య, పోశం, శ్రీధర్, శశీలం శ్రీనివాస్,రాము, దాసరి శ్రీనివాస్, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.


## ఉరుసు దర్శాల గుట్టకు బయలుదేరిన మండల ముస్లిం కమిటీ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుండి ఊరేగింపుగా గుర్రాల నాట్యంతో డిజె సౌండ్ లతో ముస్లిం కమిటీ దర్శాల దర్గాపై ఊరేగింపుగా ఫాతియా తీసుకొని అన్వాయితీగా సింగారం గ్రామానికి చెందిన అజిత్ దర్గా కమిటీ అధ్యక్షులు ఇంటి నుండి బయలుదేరి ఎల్లారెడ్డిపేట నుండి నారాయణపురం మీదుగా సింగారం దర్శాల గుట్టపై ఉన్న దర్శాల్ దర్గాను సందర్శించి మొక్కులు చెల్లించి. ఆఅనంతరం హిందూ ముస్లిం ఐక్యతగా అన్నదాన ప్రసాదం వచ్చిన వారికి భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.ఈ యొక్క కార్యక్రమానికి సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీ రామారావు. వేములవాడ ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ హాజరుకానున్నారు సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా ముస్లిం కమిటీ ఆహ్వానించారు. వారి యొక్క ఆహ్వాని తప్పకుండా హాజరవుతామని తెలిపారు ఇంకేటి రామారావు కొరకు బి. ఆర్.స్. నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పర్యవేక్షణ పనిచేస్తున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు. దర్శల దుర్గా పై రావడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలవగానే కాంగ్రెస్ నాయకులు కూడా హడావుడి నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపురం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్. ముస్లిం కమిటీ అధ్యక్షులు షాదుల్లా. మండల ముస్లిం కమిటీ. గుర్రాల సవారితో ఊరేగింపుగా నాట్యమాడుతూ మహారాష్ట్ర నుండి కావాలి ప్రోగ్రాం ఏర్పాటు చేయనున్నారు ఇట్టి కార్యక్రమానికి నలుమూల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని ముస్లిం కమిటీ వాస్తవం రిపోర్టర్లకు తెలియజేశారు.

## ఆర్థిక సాయం అందజేత



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణం హనుమాన్ నగర్ గొర్ల శ్రీనివాస్ వయసు (48) మెకానిక్ పనిచేస్తూ ఉండేవాడు.అనుకోకుండా ఇటీవల ఉరేసుకుని చనిపోయాడు. తోటి మిత్రుడు నికోల్పోయిన సందర్భంగా గురువారం వ్యాను ఓనర్లు డ్రైవర్లు యూనియన్ అసోసియేషన్ తరపున అతని కుటుంబ సభ్యులకు 19200 రూపాయలు సహకారం అందజేశారు. ఆర్థిక చేయూతను అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు యాస శ్రీనివాస్,రాగుల పోశయ్య,ఎండి.ముజాఉద్దీన్,జంగపెల్లి తిరుపతి,రాగుల శ్రీనివాస్, సుమన్,సదానందం,రమేష్,గడ్డం సదానందం, యండి. యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి టౌన్ అధ్యక్షుని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లాతంగళ్ళపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగపల్లి బిక్షపతి ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య వారికి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్య



క్షుడు రాజన్న తంగల్లపల్లి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి జగన్ సిరిసిల్ల పాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి టిఆర్ఎస్ నాయకులు పడగల రాజు నందగిరి భాస్కర్ గౌడ్ కందుకూరి రామ గౌడ్ క్యారం జగత్ తిరునారి భాను మూర్తి నేరెళ్ళ అనిల్ గౌడ్, కొంగరి నరేష్ మరియు బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## కన్నాపూర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా వంగల రవీందర్ రెడ్డి

వాస్తవం : శంకరపట్నం ప్రతినిధి



కన్నాపూర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా వంగల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నాయిని నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్‌లో గురువారం కన్నాపూర్ పురుషుల పొదుపు పొదుపు సంఘం 23వ వార్షిక మహాసభను నిర్వహించారు.సంఘంలో నాలుగుస్థానాలకు డైరెక్టర్లుగా ఆరుగురు అభ్యర్థులు పాల్గొనగా, ఓటింగ్ ద్వారా నలుగురు గెలుపొందారు.డైరెక్టర్లుగా పెండ్యాల సంపత్, నాయిని నాగరాజు, వంగల మహేందర్ రెడ్డి, రెడ్డి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.23వ వార్షిక నివేదికను ఘనకులు బూస తిరుపతి చదివి వినిపించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వంగల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు, సంఘంలోని సభ్యుల సహకారంతో పొదుపు సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు నరహరి రాజిరెడ్డి, సమితి ఘనగులు కాసగొని ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలలో ముఖ్యమంత్రితో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే



విజయరమణ రావు

వాస్తవం : పెద్దపల్లి అర్బన్

భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పలువురు ఎమ్మెల్యేలుతో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు,ఆలయ అర్చకులు,తదితరులు పాల్గొన్నారు.

## ధర్వేషావాలి దర్గాను దర్శించుకోనున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామం సమీపంలో దర్గాల గుట్ట పైన ఉన్న ధర్వేషావాలి దర్గా ఉర్సు ఉత్సవాలు బుధవారం నుండి షేక్ అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈకార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువు హాజరు కానున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య పేర్కొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

### అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు

వాస్తవం : మాడుగుల



మాడుగుల మండలంలోని నాగిళ్ల గ్రామంలో రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ప్రోగ్రాం జరిగింది ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ మురళి మాట్లాడుతూ రైతులు సాగుకు సిద్ధమవుతున్న వేళ పంటల విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. విత్తనం మొదలుకొని పంట అమ్మే వరకు తదితర అంశాలపై రైతులకు తగు సలహాలు సూచనలు చేయడం జరిగింది. అంతేకాకుండా పంట మార్పిడి నీటిని యాజమాన్యం చేయడం సేంద్రియ వ్యవసాయం నూతన వంగడాలు వివిధ రకాల పంటలలో చీడపీడల యాజమాన్యం నేల సంరక్షణ చెట్లను నాటడం ద్వారా కలిగే లాభాలు తదితర అంశాల పై రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ నాయక్ ప్రియాంక జోష్న భార్గవి ఏంసి డైరెక్టర్ ఉడతల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను ఆహ్వానించిన ఆత్మకూరు అంబేద్కర్ యువజన సంఘం


వాస్తవం : ఆత్మకూరు



ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ దళిత నాయకుడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించేందుకు యువజన సంఘం సభ్యులు హైదరాబాద్ ప్రయాణించారు. ఈ సందర్భంగా సంఘానికి చెందిన బిక్షపతి, చందర్, మయాకర్, సురేష్ తదితరులు పాల్గొని ఆయనను ఆహ్వాన పత్రిక అందజేశారు. డా. అంబేద్కర్ ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమైందని వారు పేర్కొన్నారు. తమ గ్రామానికి సంఘసామూహిక చైతన్యం కలిగించడంలో అంబేద్కర్ విగ్రహం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యాచరణలో యువత ముందుండి నడవడం స్ఫూర్తిదాయకమని పలువురు.అభినందిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక న్యాయం పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఉపయోగపడతాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# మే 20 తారీకు జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

వాస్తవం : కాసిపేట



కాసిపేట -2వగని పై జె ఎస్ సి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో. ఏ ఐ టి యు సి ఐ ఎన్ టి యు సి ,సిఐటియు టీబీజీకేస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం బడ పెట్టుబడిదారులకు కొ మ్ము కాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటీకరణ చేస్తూ 44 చట్టాలలో 29 చట్టాలను 4 కోడ్ లుగా మార్చి పార్లమెంటులో ఆమోదించరు.ఆ చట్టాలు అమలులోకి వస్తే యావత్ భారతదేశంలో నివసిస్తున్న కార్మిక వర్గానికి అన్యాయం జరుగుతుంది.పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టలను కార్మికుల శ్రమను సంపాదన కార్పోరేట్ శక్తులకు కట్ట పెట్టడానికి ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కార్మికులను బానిసగా మార్చే చట్టాలకు వ్యతిరేకంగా మే 20 తారీకున జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయవలసిందిగా కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, నరసయ్య వెంకటేష్ మిగతా కమిటీ సభ్యులు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగమణి గోపాల్, టీబీజీకేఎస్ సారంగపాణి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# చెల్పూర్ హైస్కూల్లో రబ్బి ఆటల పోటీలు ప్రారంభం

వాస్తవం : హుజురాబాద్ రూరల్




హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గల హైస్కూలు గ్రౌండ్‌లో రబ్బి ఆటల పోటీలు కరీంనగర్ జిల్లా రబ్బి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈకార్యక్రమానికి రిటైర్డ్ పి. ఈ. టి లు సారయ్య సార్, రాజిరెడ్డి, ఏ. శిరీష పాల్గొన్నారు.రబ్బి జిల్లా ప్రెసిడెంట్ చిరంజీవి అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో రబ్బి ఆటల పోటీలను పర్యవేక్షించారు.ఈసందర్భంగా శిరీష మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉన్నతమైన భవిష్యత్తును పొందడం కోసం శారీరక మానసిక దృఢత్వం అవసరమని, విద్యతో పాటు క్రీడలను విద్యార్థులు తప్పనిసరిగా ఆడాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమాన్నిరబ్బి ప్రధాన కార్యదర్శి నిరంజన్ చెల్పూర్ హై స్కూల్ పి.ఇ.టి శ్రీనివాస్,లను తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో గ్రామ యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ కృషి చేయాలి

## తరచు ప్రమాదాలు జరిగే స్థలాలలో హెచ్చరిక సూచనలు పెట్టాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి భాస్కర్



వాస్తవం : మంచిర్యాల జిల్లా (ప్రతినిధి)

మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి భాస్కర్ లు స్పష్టం చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.సి.పి. ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి ఒక్క వాహనదారుడికి రోడ్డు భద్రత నియమాలు,మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు టర్న్, ఇతర సూచికల గురించి అవగాహన కలిగి ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బోయపల్లి రోడ్ నుండి తాండూర్ వరకు, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుండి హనుమాన్ విగ్రహం వరకు, నస్పూర్ లోని కృష్ణకాలనీ నుండి దొరగారిపల్లె వరకు సర్వీస్ రోడ్లు నిర్మించాలని, లక్సెట్టిపేటలోని ఆంధ్రబోర్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు, కోటపల్లి మండలంలో, జన్నారం మండలంలో చింతగూడ, పొనకల్, బస్టాండ్ ప్రాంతాలలో, ఇందారం ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ప్రమాదాల నివారణలో భాగంగా లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తా నుండి మేదరివాడ, టి.టి.డి. కళ్యాణమండపం, రైల్వేస్టేషన్, లక్ష్మిటాకీస్ చౌరస్తా లలో సిగ్నల్స్, రేడియమ్స్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కోరారు. వారానికి ఒకరోజు వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టాలని, జిల్లాలోని ప్రతి వైన్స్, బార్-రెస్టారెంట్ల వద్ద పార్కింగ్ స్థలము ఉండేలా చర్యలు తీసుకోవాలని, మార్కెట్ ఏరియాలో వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ రాచర్ల బొప్పా పూర్ కమిటీ సమావేశం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ శ్రీ సబేరా బేగం. అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్ల కొలగోలు కేంద్రాలు, మిషన్స్, కాంటాలు మరియు మార్కెట్ కమిటీ అభివృద్ధి అంశాలు చర్చకు రావడం జరిగింది వాటిని కులవకుశంగా చర్చించినారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీ సుడిదీ రాజేందర్ , కొంగరి కృష్ణ రెడ్డి, మేడిపల్లి రవీందర్ , మరి నారాయణరెడ్డి , శెట్టిపల్లి బాలయ్య , గణపతి గారు, మేండే శ్రీనివాస్ యాదవ్ , గంట లక్ష్మీ బుచ్చ గౌడ్ , పొన్నాల తిరుపతి రెడ్డి , సత్యం రెడ్డి, జంగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# సత్తు శ్రీనివాస్ రెడ్డి ఔదార్యం



## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

వాస్తవం : తంగళ్ళపల్లి

అనారోగ్య కారణలతో మృతి చెందినా మండేపల్లి గ్రామ పంచాయతీ కార్మికురాలు పోచ ఎల్లవ్వ.నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లవ్వ ఆర్థిక పరిస్థితి చూసి ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు ముందుకొచ్చిన దాతలు. మృతురాలు ఎల్లవ్వ కుటుంబానికి తనవంతు సహాయంగా 50 కె జిల బియ్యాన్ని అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి.సత్తు శ్రీనివాస్ రెడ్డికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపిన మృతురాలి కుటుంబ సభ్యులు,పలువురు నాయకులు.ఈ కార్యక్రమంలో పిసిరీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు -ఆసని మహిపాలిరెడ్డి మండల అధ్యక్షురాలు-హరిక రెడ్డి యాస రాజేష్ అమరగొండ బాలయ్య,తంగళ్లపల్లి రవి,పెద్ది పర్శరం గౌడ్ బుర్ర బబ్లు ,చెక్కపల్లి శెంకర తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



వాస్తవం : జమ్మికుంట

జమ్మికుంట గాంధీ చౌరస్తా లో కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలని కండిస్తూ హుజురాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మునిసిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ , జమ్మికుంట మాజీ సర్పంచ్ సురేందర్ రాజు, అధికార ప్రతినిధి రమ రెడ్డి , సట్ల సునీల్ గౌడ్,గండికోట సమ్మయ్య,ముకుంద సుధాకర్,అహ్మద్ పాషా,అప్పం మధు,పరశురాం గౌడ్, విజయ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,మల్లికార్జున్,రాకేష్ గౌడ్,పసునూటి శివ,చిలుక హరీకుమార్, వీణవంక శివ,వెంకటేష్,రవీందర్,రాములు ,గంగభవాని,సమ్మయ్య,రాజు,సమిరెడ్డి, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పైపులైను కొరకు వినతి



వాస్తవం : రాజేంద్రనగర్

వర్షపు నీరు సాఫీగా వెళ్ళక ఇబ్బందులు తలెత్తుతుండడంతో కొత్త పైపులైను కొరకు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన అత్తాపూర్ బిజెపి నాయకులు .గురువారం బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారా గూడెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జోనల్ కమిషనర్ టి. వెంకన్నకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... అత్తాపూర్ డివిజన్లోని శివాజీ నగర్, నంది ముసలయ్యగూడ వద్ద ఉన్న సాయిబాబా గుడి ముందు వర్షం పడ్డప్పుడల్లా మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచిపోతున్నాయన్నారు.అంతేకాకుండా నౌనెంబర్, పాండురంగానగర్, హుడా కాలనీల నుండి వస్తున్న వర్షపు నీరు శివాజీ నగర్ దగ్గర వచ్చి నిలిచిపోతుంది. దీంతో ఈ ప్రాంతంలో ఉన్న ఇండ్లలోకి వర్షపు నీరు చేరుతుంది. ఉన్న పైపులైను కూడా చిన్నదిగా ఉండడంతో వర్షపు నీరు సాఫీగా వెళ్లలేక పోతుందని అన్నారు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సూచించారు.డివిజన్ పరిధిలోనే చాలా ప్రాంతాలలో వర్షం పడ్డప్పుడల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న పైపులైన్లు చిన్నగా ఉండడంతో వర్షపు నీరు సాఫీగా వెళ్లడం లేదని అన్నారు. ఇప్పుడు ఉన్న పైపులైన్ల స్థానంలో పెద్ద పైపులను మార్చాలని కోరడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జోనల్ కమిషనర్ కు వివరిస్తూ వినతి పత్రం అందజేయడం జరిగిందని వెల్లడించారు. సమస్య పరిష్కారానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమరయ్య, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సాబాద విజయ్ కుమార్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్, పుస్తకాల అశోక్, బర్లా మల్లారెడ్డి, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ప్రస్తుత సంవత్సరం మరో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ విస్తరించాలి**
**ఆయిల్ ఫామ్ సాగు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



వాస్తవం : పెద్దపల్లి
గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయిల్ ఫామ్ లక్ష్యాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 1300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు రైతులను గుర్తించామని, 750 ఎకరాల రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలకు సంబంధించిన డీడీలు కూడా చెల్లించారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, ఆ రైతుల పోలాలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి చర్యలు చేపట్టాలని అన్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు జిల్లాలో 1500 ఎకరాలలో ఆయిల్ సాగు విస్తరణ జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓ శేషు, పాల్గొన్నారు.

## అక్రమ సంబంధంలో మధ్యవర్తి హత్య



వాస్తవం : అందోల్
ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవడానికి ఒకరిని హత్య చేసినట్లు జోగిపేట సిఐ అనిల్ కుమార్ తెలిపారు. ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హత్య వివరాలు వెల్లడించారు పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన పుట్ట అనిల్ తన తండ్రి వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఆమెకు మధ్య వర్తిగా జయమ్మ వ్యవహ రిస్తుందని ఆమెను అడ్డు తొలగించుకోవడం కోసం దప్పు వినీతు సాయంతో అదే గ్రామానికి చెందిన బేగారి జయమ్మ ను ఇంట్లోకి పిలిచి ఇద్దరు గొంతు నులిపి అత్త చేశారు. ఆమె వంటి పై ఉన్న బంగారు గొలుసు చెవి కమ్మలు మాటీలు చెవి గువ్వపోగు వంకు సెల్ ఫోను తీసుకొని అమ్మేశావాన్ని కారులో చేగుంట వడియారం రూట్లో పెట్రోల్ పోసి తగలబెట్టారు. సంఘటన రోజు ఇద్దరూ గ్రామంలో లేకపోవడంతో అనుమానించి వారిద్దరిని విచారించగా పై విషయాలు ఒప్పుకున్నారని సిఐ తెలిపారు వారిరువురిని అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీలు

వాస్తవం : వేములవాడ (ఆర్ సి ఇంఛార్జి)
రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గం లోని చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వేములవాడ మండలం హన్మాజీపేట కాయకల్ప అసెస్మెంట్ జిల్లా టీం తో గురువారం తనిఖీ లు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యతతో కూడిన సదుపాయాలు వైద్య సహాయము పొందే వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. ఆస్పత్రి పరిసరాలతో పాటు ఆసుపత్రి లోపల పరిశుభ్రతతో పాటు, వ్యాధిగ్రస్తులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి త్రాగునీరు, బాత్ రూమ్, విద్యుత్ సౌకర్యం, బిల్డింగ్ నాణ్యత ప్రమాణాలను జిల్లా క్వాలిటీ సిబ్బందితో తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ టీం ఎన్ హెచ్ ఎం డి పి ఓ రాజేందర్, క్వాలిటీ మేనేజర్ సింధుజ, వైద్యాధికారులు డాక్టర్ సురేష్, డాక్టర్ దివ్యశ్రీ లు, ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి జన్మదిన వేడుకలు

వాస్తవం : శంకరపట్నం ప్రతినిధి
శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వ ర్యంలో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో మానకొండూర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మోత్కూరి సమ్మయ్య, వీరస్వామి, నాయకులు పిన్ రెడ్డి నరసింహారెడ్డి, శ్రీకాంత్, మ్యాకల కుమార్, గొడిశాల తిరుపతి గౌడ్, పార్థసారథి, నాయకులు పాల్గొన్నారు.



## తాటి చెట్టుపై నుంచి పడిన బాలసాని శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికుని పరామర్శించిన

**సర్దార్ సర్వాయి పాపన్న, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్**

వాస్తవం : అంతర్గాం
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలోని గీతా కార్మికుడు బాలస్వామి శ్రీనివాస్ గౌడ్ గత కొద్ది రోజుల క్రితం తాటి చెట్టు పై నుంచి పడి మృత్యువుతో పోరాడి ప్రాణాపాయ స్థితిలో ఉండి చికిత్స పొంది ప్రథమ చికిత్స నిమిత్తం ఆరోగ్యం కోలుకొని ఇంటికి రావడం జరిగింది. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగం సచ్చయ్య గౌడ్ తన గృహం అయినటువంటి గోలి వాడకు చేరుకొని ఆ గ్రామంలో ఉన్నటువంటి గౌడ సంఘం అధ్యక్షులు ,గోలి వాడ మాజీ ఎంపిటిసి కోల రామ్మూర్తి గౌడ్, కోలా లక్ష్మణ్ గౌడ్ తో సహా అతనిని, అతని కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వాయి పాపన్న ,గౌడ సంఘం అధ్యక్షులు సింగం సత్తయ్య మాట్లాడుతూ గౌడ సంఘం యూనియన్ తరపున అలాగే బీసీ కార్పొరేషన్ ద్వారా వచ్చే అటువంటి నిధులను కానీ ఆర్థిక సాయం గాని వెంటనే మంజూరు చేయాలని అలాగే ఆప్కారి తరపున వచ్చేటటువంటి ఎక్స్ గ్రేషియా వెంటనే వచ్చే విధంగా చూడాలని సంబంధిత అధికారులు అయినాను అటువంటి అంతర్గా మండల అధికారులు గానీ గ ప్రభుత్వ అధికారులను గాని కోరుతున్నట్లు సర్వాయి పాపన్న ,గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు, సీనియర్ పాత్రికేయ జర్నలిస్ట్, రాష్ట్ర నాయకులు గౌడ సంఘం నాయకులు కోల కొల కృష్ణ గౌడ్ ,గోలివాడ మాజీ ఎంపిటిసి, గోలివాడ గౌడ సంఘం అధ్యక్షులు ,జిల్లా గౌడ సంఘం నాయకులు కోల రాజేశ్వరి- రామ్మూర్తి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటు



వాస్తవం : ఏర్గట్ల
మండలంలోని బట్టాపూర్ గ్రామంలో స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాల ఏర్పాటును ఎస్సై బి.రాము గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి పర్యవేక్షించి గ్రామంలో ఏడు చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి. రాము మాట్లాడుతూ...ప్రస్తుత పరిస్థితులలో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి అని మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎక్కడైనా పనిచేయని సీసీ కెమెరాలు ఉంటే వాటిని పునరుదించుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో గ్రామాలను సురక్షితంగా ఉంచుకోవచ్చని,దొంగల బారిన పడకుండా ఉండవచ్చని గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు తిరిగితే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బత్తుల సంజీవ్,సభ్యులు రైతు రమేష్,కాటిపల్లి పెద్దసాగర్, నూకల గంగాధర్,యాదవ్, నంద్,రఫీ గ్రామస్తులు బాలే శ్రీనివాస్, భూఖ్య రమేష్ పాల్గొన్నారు.

# మా ఊరిని బ్రతికించండి సారు

వాస్తవం : తాండూర్
మట్టి కుప్పల కింద నాలుగు తరాల జ్ఞాపకాలను పూడ్చకుండా మా ఊరిని బ్రతికించండని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని మాదారం గ్రామ ప్రజలు వేడుకున్నారు. బుధవారం సాయంత్రం మాదారం గ్రామపంచాయతీ లోని పోచంపల్లి గ్రామంకి వచ్చిన ఎమ్మెల్యేకి మాదారం గ్రామ ప్రజలు మా దారం గ్రామం భవిష్యత్తు కోసం వినతి పత్రం ఇచ్చారు. సింగరేణి సంస్థ ఎంవికె ఓపెన్ కాస్ట్ లో భాగంగా వెలికి తీసిన మట్టిని మాదారం గ్రామంలో పోయడానికి సర్వే చేస్తుంది అనే ఊహగానాల నేపథ్యంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇచ్చి గ్రామాన్ని కాపాడాలని వేడుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి మాదారం క్వార్టర్లలో నివసిస్తున్న మాజీ కార్మికులకు, కార్మికేతరులకు క్వార్టర్లను కేటాయించి, పట్టాలు ఇవ్వాల్సిందిగా కోరారు. దీనికిగాను ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందిస్తూ త్వరలో సీఎండీతో చ



ర్చించి మీ సమస్యకు పరిష్కారం చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సూరం దామోదర్ రెడ్డి, జిపి ఫ్లోర్ లీడర్ కుష్ణ పెల్లి లక్ష్మణ్, మాజీ వార్డ్ సభ్యులు గొర్లపల్లి బానేష్,గ్రామ కాంగ్రెస్ నాయకులు మీనుగు క్రిష్ణ,శ్రీనివాస్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.









# రాష్ట్ర మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
## నేడే రుద్రంగిలో పర్యటన

వాస్తవం : రుద్రంగి
రెవెన్యూ, హౌసింగ్ ఐ పిఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి ఏర్పాట్ల పై గురువారం రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏం ఎల్ ఏ ఆది శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..... భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి చట్టం ముందస్తుగా 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహించామని, ప్రస్తుతం ప్రతి జిల్లాలో ఒక మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గతంలో ప్రభుత్వ భూములు వ్యవసాయ చేస్తున్న పేదలకు, దళితులు గిరిజనులకు అసైన్ మెంట్ పట్టాలు, పోడు భూముల పట్టాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. గత ధరణి చట్టం సమయంలో అసైన్ మెంట్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ధరణి వ్యవస్థతో పేదలకు అనేక ఇబ్బందులు వచ్చాయని, సమస్యల పరిష్కారానికి రూల్స్ తీసుకుని రాలేదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీ మేరకు నూతనంగా భూ భారతి చట్టం రూల్స్ తో సహా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధ్యక్షుడిగా అసైన్మెంట్ కమిటీలను కూడా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని





విప్ తెలిపారు. అసైన్ మెంట్ కమిటీల ద్వారా ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటూ పట్టాలు రాని అర్హులు ఎవరైనా ఉంటే వారికి తప్పనిసరిగా అందజేస్తామని ప్రకటించారు. రుద్రంగి మండల కేంద్రానికి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వస్తారని తెలిపారు. రుద్రంగి మండలంలో మంజూరైన 243 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం కూడా హౌసింగ్ శాఖ మంత్రి చేతులమీదుగా జరుగుతుందని తెలిపారు. రుద్రంగిలో ఇంటి కోసం పేదలు చేసుకున్న దరఖాస్తులు ఇంకా ఏమైనా పెండింగ్ లో ఉంటే వెంటనే మంజూరు చేయాలని జిల్లా ఉన్నతాధికారులను విప్ ఆదేశించారు. మంత్రి పర్యటనకు రైతులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ... భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుద్రంగిలో పర్యటించనున్నారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. రుద్రంగి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహణకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు సూచించారు. రెవెన్యూ సదస్సుల వద్ద పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ మొదలగు ఏర్పాట్లను ఎంపీడీవో పకడ్బందీగా పూర్తి చేయాలని, హెలిపాడ్ వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, టెంట్, కుర్చీలు , సభా వేదిక వంటి ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారి పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అంబులెన్స్ అందుబాటులో పెట్టాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సమావేశం వద్ద ఫైర్ ఇంజన్ అందుబాటులో పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసి ప్రారంభించే కార్యక్రమ ఇంటి స్థలాలు, హెలిపాడ్, బహిరంగ సభా వేదిక, రెవెన్యూ సదస్సులు జరిగే సభ వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి సహాయ కేంద్రం వంటివి పరిశీలించారు. ఈ సమావేశంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి రాధాబాయ్ , రుద్రంగి తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, ఈఈ ఆర్ అండ్ బీ వెంకట రమణయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ రజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.